## తల్లిపాల వారోత్సవాల గోడప్రతులు ఆవిష్కరణ

తల్లిపాల వారోత్సవాల గోడప్రతులను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

కామారెడ్డి, ఆగస్టు 1 : జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా తల్లిపాల వారోత్సవాల ప్రాముఖ్యతను తెలిపే పోస్టర్లను కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తల్లిపాలు పిల్లలకు మానసిక, శారీరక ఎదుగుదలకు పోషకాలు అందుతాయని అన్నారు. తల్లి పాలల్లో రోగనిరోధక శక్తి ఉంటుందన్నారు. తల్లులు పిల్లలకు పాలు ఇవ్వడంతో బ్రెస్ట్ క్యాన్సర్ రాకుండా కాపాడుతుందని తెలిపారు. చిన్నారులకు ముర్రుపాలు తాగించాలని అన్నారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డాక్టర్ చంద్రశేఖర్, డీడబ్ల్యూవో బావయ్య, డీసీహెచ్ఎస్ డాక్టర్ విజయలక్ష్మి, ఆర్ఎంవో శ్రీనివాస్, వైద్యాధికారులు వేణుగోపాల్, చలపతి, పద్మజ పాల్గొన్నారు.

## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

కామారెడ్డి/భిక్కనూరు, ఆగస్టు 1 : కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని లింగాపూర్ గ్రామంలో అంగన్‌వాడీ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ డాక్టర్ బాలకృష్ణ మాట్లాడుతూ.. గర్భిణులు, బాలింతలు, పిల్లలకు పౌష్టికాహారాన్ని ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ ఉమారాణి, కల్పన, పద్మజా, లలిత, ఆశ వర్కర్లు జ్యోతి, అనురాధ, లక్ష్మి, మల్లీశ్వరి, ఏఎన్ఎం కవిత, డ్వాక్రా మహిళా అధ్యక్షురాలు సంతోషి తదితరులు పాల్గొన్నారు. భిక్కనూరు మండలంలోని కాచాపూర్, బస్వాపూర్ గ్రామాల్లో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ మంజుల, యాదమ్మ, ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనుల పరిశీలన

కాచాపూర్‌లో సిబ్బందితో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి

భిక్కనూరు/బీబీపేట్, ఆగస్టు 1 : భిక్కనూరు మండలంలోని కాచాపూర్ గ్రామాన్ని అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య పనులను పరిశీలించి తాగునీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట ఇన్‌చార్జి ఎంపీడీవో రాజ్‌కిరణ్‌రెడ్డి, డీఎల్‌పీవో కార్యదర్శి మానిక, కారోబార్ తిర్మల్‌రావు, సిబ్బంది ఉన్నారు. బీబీపేట్ మండలం జనగామ గ్రామంలో పంచాయతీ కార్యదర్శి కళ్యాణ్ పారిశుద్ధ్య పనులు, నీటి ట్యాంకులను బ్లీచింగ్ పౌడర్‌తో శుభ్రం చేయించామన్నారు.

## ఎమ్మార్పీఎస్ నాయకుల సంబురాలు

మాచారెడ్డి/భిక్కనూరు/బాన్సువాడ/కామారెడ్డి, ఆగస్టు 1 : ఎస్సీ వర్గీకరణ ఏబీసీడీగా విభజించాలని సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తూ ఎమ్మార్పీఎస్ నాయకులు మాచారెడ్డి, భిక్కనూరు, బాన్సువాడ, కామారెడ్డిలో గురువారం సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మాచారెడ్డి మండలాధ్యక్షుడు బట్ట రమేశ్ మాట్లాడారు. 30 ఏండ్ల నుంచి మందకృష్ణ మాదిగ చేస్తున్న పోరాటానికి ఫలితం లభించిందని అన్నారు. బాన్సువాడలోని అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ బాబు జగ్జీవన్ రామ్ సంఘం నాయకులు సంబురాలు చేసుకున్నారు. ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తూ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, స్వీట్లు పంచుకొని సంబురాలు జరుపుకొన్నారు.

# సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

సదాశివనగర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కామారెడ్డి/బాన్సువాడ/రామారెడ్డి, ఆగస్టు 1 : అసెంబ్లీ సమావేశాల్లో సీఎం రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిపై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బీఆర్ఎస్ నాయకులు కామారెడ్డిలోని నిజాంసాగర్ చౌరస్తా వద్ద రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను గురువారం దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సబితా ఇంద్రారెడ్డిపై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా సీఎం వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పే వరకు ఈ పోరాటం ఆపబోమని అన్నారు. రాబోయే రోజుల్లో మహిళల పట్ల ఇలానే వ్యవహరిస్తే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పిప్పిరి వెంకటి, మాజీ వైస్ చైర్మన్ కుంబాల రవి యాదవ్, కౌన్సిలర్లు నజీరుద్దీన్, కృష్ణాజీరావు, నాయకులు గరిగంటి లక్ష్మీనారాయణ, కాసర్ల స్వామి, భాను, మల్లేశ్ యాదవ్, భూమేశ్‌యాదవ్, ఫేరోజ్, ఆరిఫ్, మన్సూర్, రాజేందర్, రమేశ్, వెంకటి తదితరులు పాల్గొన్నారు. బాన్సువాడలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ నాయకుడు, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పిచ్చోడి చేతిలో రాయిలా మారిందని అన్నారు. కార్యక్రమంలో చాకలి సాయిలు, రమేశ్‌యాదవ్, శివ, సూరి, గౌస్, ఆటో మౌలా, సంజయ్ యాదవ్, గోపాల్, తిర్మలాపూర్ నాగరాజు పాల్గొన్నారు. సదాశివనగర్ మండలం పద్మాజీవాడి ఎక్స్ రోడ్డు వద్ద అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ బీఆర్ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బొల్లిపిల్లి మహేందర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ పడిగెల రాజేశ్వర్‌రావు, నాయకులు కలాలి సాయాగౌడ్, కమలాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## 'మాతాపితృల సేవ' పుస్తకావిష్కరణ

కామారెడ్డి, ఆగస్టు 1 : వేదపురోహితుడు గంగవరపు ఆంజనేయశర్మ రచించిన 'మాత, పితృల సేవ' పుస్తకాన్ని కామారెడ్డి మండలం ఉగ్రవాయి ప్రేమసాయి మందిరంలో వేద పండితులు గురువారం ఆవిష్కరించారు. రాష్ట్రంలోని నలుమూలలా నుంచి వేద పురోహితులు వచ్చి వారి తల్లిదండ్రులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో వేద పురోహితులు, బ్రాహ్మణ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## యువకుడిని కాపాడిన పోలీసులు

నస్రుల్లాబాద్, ఆగస్టు 1 : బీర్కూర్‌కు చెందిన ప్రవీణ్ అనే యువకుడిని పోలీసులు గురువారం కాపాడారు. మద్యం మత్తులో కుటుంబ సభ్యులను కొట్టి బీర్కూర్ బదన్ చెరువులో దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఆ సమయంలో పొలానికి వచ్చిన కొందరు డయల్ 100కు ఫోన్‌చేసి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు చెరువు వద్దకు చేరుకొని ప్రవీణ్‌ను కాపాడి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## విద్యుత్ షాక్‌తో ఒకరి మృతి

మాచారెడ్డి, ఆగస్టు 1 : విద్యుత్ షాక్‌తో ఒకరు మృతి చెందిన ఘటన పాల్వంచ మండలంలోని ఏల్పుగొండ గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. ఎస్సై అనిల్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన గెరిగంటి ప్రవీణ్(28) గ్రామశివారులోని కోళ్ల ఫామ్ వద్ద ఓ పొడవాటి ఇనుప రాడ్‌తో కొబ్బరికాయలు తెంపుతుండగా 11 కేవీ వైర్‌కు సలాక తగలడంతో విద్యుత్ షాక్‌కుగురై అక్కడికక్కడే మృతిచెందినట్లు తెలిపారు. తల్లిదండ్రులు నర్సవ్వ, పెద్దులూ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

## పల్లె ప్రగతి పనుల పరిశీలన

దోమకొండ/నాగిరెడ్డిపేట, ఆగస్టు 1 : గ్రామాల్లో పల్లె ప్రగతి పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ అన్నారు. మండలంలోని చింతమాన్‌పల్లి, ముత్యంపేట్ గ్రామాలను గురువారం సందర్శించి పల్లె ప్రగతి పనులు, పంచాయతీ రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయితీ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు. నాగిరెడ్డిపేట మండలంలోని జప్తిజాన్కంపల్లి, రామక్కపల్లి గ్రామాలను ఇన్‌చార్జి ఎంపీడీవో ప్రభాకర్ గురువారం సందర్శించారు. పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. విధులను సక్రమంగా నిర్వహించాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. గ్రామ పంచాయతీ రికార్డులను తనిఖీ చేశారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో అభివృద్ధి పనులను పరిశీలించి, పనులు త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు.

## కరపత్రాల ఆవిష్కరణ

కామారెడ్డి, ఆగస్టు 1 : పంజాబ్ రాష్ట్రంలోని అమృత్‌సర్ పట్టణంలో ఈ నెల 7వ తేదీన నిర్వహించనున్న 'హలో బీసీ.. చలో అమృత్ సర్' మహాసభకు సంబంధించి కరపత్రాలను బీసీ విద్యార్థి సంఘం నాయకులు గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నీల నాగరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్, యోగేశ్, అరవింద్, సాయి, విజ్ఞేశ్, శశి కుమార్, రాజు, ధనరాజ్, ప్రమోద్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## దోమకొండ సబ్ రిజిస్ట్రార్ బదిలీ

దోమకొండ, ఆగస్టు 1: దోమకొండలో సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేసిన జబ్బర్ బదిలీ అయ్యారు. ఆయన గురువారం బదిలీపై హుస్నాబాద్‌కు వెళ్లినట్లు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బంది తెలిపారు.

## తప్పుడు పోస్టర్లు అతికించిన వ్యక్తి అరెస్ట్

కామారెడ్డి, ఆగస్టు 1 : కామారెడ్డి పట్టణంలో 'అడ్రస్ చెబితే ఇంటి వద్దకే అమ్మాయి' అనే సెక్స్ వర్క్ పేరుతో పోస్టర్లు వెలిశాయని, దానిపై విచారణ చేశామని పట్టణ సీఐ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. సెక్స్ వర్క్ పేరుతో పోస్టర్ అతికించిన వ్యక్తి ఫోన్ నంబర్ ఆధారంగా అతడిని పట్టుకున్నామన్నారు. అతడిని పట్టుకొని విచారించగా పేరు భరత్ అని, అతడు ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్‌కు చెందిన వ్యక్తి అని తెలిసిందన్నారు. ఆ పోస్టర్లు వేసింది తానేనని ఒప్పుకున్నాడని తెలిపారు. ఇతడికి ఎలాంటి సెక్స్ రాకెట్‌తో సంబంధం లేదన్నారు. మారిన చట్టాలకు అనుగుణంగా కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కామారెడ్డిలో ఏదైనా అనైతిక కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని సీఐ సూచించారు.

పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

## జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

భిక్కనూరు, ఆగస్టు 1 : జాతీయస్థాయి పోటీలకు భిక్కనూరు బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు ఉపాధ్యాయులు తెలిపారు. ఈ నెల 5 నుంచి 8వ తేదీ వరకు ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రలో నిర్వహించే టగ్‌ఆఫ్ వార్ పోటీల్లో తెలంగాణ రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహిస్తున్నారన్నారు. వీరిని ఉపాధ్యాయులు అభినందించారు.

## 9 వరకు స్వచ్ఛదనం-పచ్చదనం

కామారెడ్డి, ఆగస్టు 1 : ఈ నెల 5 నుంచి 9వ తేదీ వరకు రాష్ట్రంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సూచించారు. గురువారం ఆమె హైదరాబాద్‌లోని సచివాలయం నుంచి రాష్ట్ర ఉన్నత స్థాయి అధికారులతో కలిసి స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమ నిర్వహణపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ కార్యాలయం నుంచి కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్, అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డితో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 5న గ్రామాలు, పట్టణ వార్డుల్లో స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమాన్ని ప్రారంభించాలని సూచించారు. గ్రామానికి, మున్సిపల్ వార్డులకు ప్రత్యేకాధికారులను నియమించాలని అన్నారు. వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

## హత్య కేసులో ఒకరి అరెస్టు

కామారెడ్డి, ఆగస్టు 1 : గొంతు నులిమి హత్య చేసిన ఘటన కామారెడ్డి పట్టణంలో గురువారం చోటు చేసుకుందని పట్టణ సీఐ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. పట్టణ సీఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నిర్మల్ జిల్లా బాసర మండలం ఓని గ్రామానికి చెందిన ఉమాదేవిబాయి(33)కి అశోక్‌తో 14 ఏండ్ల క్రితం వివాహమైంది. ఆమెకు ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. అయితే భార్యభర్తల మధ్య గొడవల కారణంగా మూడు ఏండ్ల క్రితం వీరు విడిపోగా ఉమాదేవిబాయి తన పిల్లలను అమ్మ గౌతికబాయి వద్ద ఉంచింది. ఆమె కామారెడ్డికి వచ్చి ఇక్కడ తెలిసిన వారి వద్ద ఉంటూ పని చేసుకొని జీవనం సాగిస్తున్నది. అయితే ఉమాదేవిబాయి అబ్బువార్ మాధవ్ అనే వ్యక్తితో కలిసి సహజీవనం చేస్తూ ఇక్కడే ఉంటుందని అన్నారు. గురువారం ఉదయం అబ్బువార్ మాధవ్‌తో గొడవ పడి చున్నీతో ఆమె మెడకు బిగించి గొంతు నులిమి హత్య చేసిన తర్వాత ఏమీ తెలియనట్లుగా కామారెడ్డి ప్రభుత్వ దవాఖానలో జాయిన్ చేయించాడని తెలిపారు. ఈ విషయం తెలిసిన ఆమె తల్లి గౌతికబాయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అబ్బువార్ మాధవ్‌పై కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు పట్టణ సీఐ తెలిపారు.

## ఘనంగా బోనాల పండుగ

నస్రుల్లాబాద్, ఆగస్టు 1 : మండల కేంద్రంలో వడ్డెర సంఘం ఆధ్వర్యంలో గురువారం బోనాల పండుగను ప్రజలు ఘనంగా నిర్వహించారు. పోచమ్మ ఆలయం వరకు మహిళలు బోనాలతో ఊరేగింపుగా వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. పోచమ్మకు నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యుడు కంది మల్లేశ్, వడ్డెర కులస్తులు పాల్గొన్నారు.

నస్రుల్లాబాద్‌లో బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న గ్రామస్తులు

# ఆయిల్ పామ్ సాగుతో అధిక లాభాలు

మొక్కను నాటుతున్న విశ్వతేజ ఆయిల్ పామ్ ఇండ్రస్ట్రీస్ జిల్లా జనరల్ మేనేజర్

నాగిరెడ్డిపేట, ఆగస్టు 1: ఆయిల్ పామ్ సాగుతో అధిక లాభాలు పొందవచ్చని విశ్వతేజ ఆయిల్ పామ్ ఇండ్రస్ట్రీస్ జిల్లా జనరల్ మేనేజర్ అశోక్ అన్నారు. మండలంలోని మాల్తుమ్మెద గ్రామ శివారులో ఆయిల్‌పామ్ ప్లాంటేషన్‌ను ఆయన గురువారం ప్రారంభించారు. అనంతరం మాట్లాడారు. ఆయిల్ పామ్ ఒక మొక్క ధర రూ.193 ఉండగా.. రైతులకు రాయితీపై కేవలం రూ.20కే ఉద్యానవన, పట్టుపరిశ్రమల శాఖల ఆధ్వర్యంలో అందిస్తున్నట్లు చెప్పారు. ఆయిల్‌పామ్ సాగు చేసే రైతులకు అంతర పంటల సాగు లేదా పర్యవేక్షణ కోసం నాలుగు ఏండ్లపాటు ఎకరానికి రూ.4200 చొప్పున అందిస్తున్నట్లు చెప్పారు. ఆయిల్‌పామ్ సాగుకు ప్రభుత్వం అన్ని సహాయ సహకారాలు అందిస్తున్నదని తెలిపారు. ఆయనవెంట పలువురు రైతులు ఉన్నారు.

## 30 ఏండ్ల పోరాటం ఫలించింది

నాగిరెడ్డిపేట, ఆగస్టు 1: సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో మందకృష్ణ మాదిగ అలుపెరుగకుండా 30ఏండ్లుగా చేస్తున్న పోరాటం ఫలించిందని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు కుంటోళ్ల యాదగిరి అన్నారు. స్థానిక విలేకరులతో గురువారం ఆయన మాట్లాడారు. మంద కృష్ణ నేతృత్వంలో ఏండ్లుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం చేస్తున్నామని తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సహకారంతో సుప్రీంకోర్టు వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇవ్వడం ఎస్సీ వర్గాల్లో సంతోషాన్ని నింపిందన్నారు. వర్గీకరణకు సంబంధించి సహకరించిన ప్రతి ఒక్కరికీ మాదిగ జాతి తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

## నేడు మాదిగలకు నిజమైన స్వాతంత్ర్యం

బాన్సువాడ, ఆగస్టు 1 : మాదిగలకు నేడు నిజమైన స్వాతంత్ర్యం వచ్చిందని, వర్గీకరణ మీద సుప్రీం కోర్టు సంచలన తీర్పు ఇచ్చిందని ఎంఎస్ఎఫ్ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు సాయిలు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 30 ఏండ్ల సుధీర్ఘ పోరాట వీరుడు మంద కృష్ణ మాదిగ అని కొనియాడారు.

## విద్యార్థినులకు సైబర్ క్రైమ్‌పై అవగాహన

రామారెడ్డి, ఆగస్టు 1: రామారెడ్డి కస్తూర్బా పాఠశాల విద్యార్థినులకు గురువారం సైబర్ క్రైమ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కామారెడ్డి షీటీం కళాబృందం, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. మూఢ నమ్మకాలు, బాల్య వివాహాలు, సైబర్ నేరాలు, మానవ అక్రమ రవాణా, డ్రగ్స్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అత్యవసర సమయంలో షీటీం ఫోన్ నంబర్ 87126 86094కు, సైబర్ నేరాలపై 1930కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో రామారెడ్డి ఏఎస్సై రవీందర్, కళాబృందం సభ్యులు ప్రభాకర్, సాయిలు, శేషారావు, సౌజన్య, భూమయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైద్యులను నియమించాలి

దోమకొండ, ఆగస్టు 1 : మండల కేంద్రంలోని ప్రభుత్వ సీహెచ్‌సీ వైద్యశాలకు వైద్యులను నియమించాలని ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీకి మాజీ జడ్పీటీసీ తిర్మల్‌గౌడ్, నాయకులకు కలిసి గురువారం వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సీఎం భేషరతుగా క్షమాపణ చెప్పాలి

- బీఆర్ఎస్ నాయకుల డిమాండ్
- అసెంబ్లీలో మహిళా ఎమ్మెల్యేలపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు

ఎల్లారెడ్డి, రామారెడ్డిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

ఎల్లారెడ్డి రూరల్/ రామారెడ్డి, ఆగస్టు 1: మహిళా శాసనసభ్యులు, రాష్ట్ర మహిళలకు సీఎం రేవంత్‌రెడ్డి భేషరతుగా క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ ఎల్లారెడ్డి పట్టణ అధ్యక్షుడు ఆది మూలం సతీశ్‌కుమార్, రామారెడ్డి మాజీ ఎంపీపీ నారెడ్డి దశరథ్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఎల్లారెడ్డి, రామారెడ్డిలో గురువారం వేర్వేరుగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. అసెంబ్లీలో మహిళా ఎమ్మెల్యేలపై సీఎం రేవంత్‌రెడ్డి అనుచిత వాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు. అక్కడ ఉన్న అక్కలు గతంలో మా పక్కన ఉండి నిండా ముంచి మీ పక్కన చేరారని సీఎం అసెంబ్లీలో అనడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. సీఎం క్షమాపణ చెప్పకుంటే మహిళా సంఘాలతో కలిసి ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఎల్లారెడ్డిలో నిర్వహించిన సమావేశంలో ఎల్లారెడ్డి సొసైటీ అధ్యక్షుడు ఏగుల నర్సింహులు, మున్సిపల్ కౌన్సిలర్లు జంగం నీలకంఠం అప్ప, ఎరుకల సాయిలు, నాయకులు ఇమ్రాన్, బర్కత్‌ఖాన్, దేవదాస్, అరవింద్‌గౌడ్, సాజిద్, నాగరాజు, రామారెడ్డిలో సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు రాంరెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పడిగెల శ్రీనివాస్‌గుప్తా, మాజీ ఎంపీటీసీ రాజేందర్, నాయకులు టంకరి రవి, తిరుపతి పాల్గొన్నారు.

## కోనాపూర్ చెరువుకు జలకళ

బాన్సువాడ రూరల్, ఆగస్టు 1 : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు బాన్సువాడ మండలంలోని కోనాపూర్ గ్రామ ఊరు చెరువు పూర్తి స్థాయిలో నిండి జలకళను సంతరించుకున్నది. చెరువు పూర్తిస్థాయిలో నిండి అలుగు పారుతున్నది. కురిసిన వర్షానికి ఈ ఏడు ముందుగానే చెరువు పూర్తిగా నిండడంతో ఆయకట్టు రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. వానాకాలం పంటలతో పాటు వచ్చే యాసంగి పంటలకు సాగునీరు ఢోకా లేదనే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**గాంధారిలో భారీ వర్షం**

గాంధారి, ఆగస్టు 1: మండల కేంద్రంతోపాటు, చుట్టు పక్కల గ్రామాల్లో గురువారం సాయంత్రం అర గంటపాటు భారీ వర్షం కురిసింది. మండల కేంద్రంలో రోడ్లన్నీ జలమయమయ్యాయి. గాంధారి పెద్ద చెరువుతోపాటు గుజ్జుల్, కాటేవాడి, కాటేవాడి, పొతంగల్ కలాన్, తిమ్మాపురం, గౌరారం పెద్ద చెరువులు అలుగులు పారుతున్నాయి. గాంధారి, పొతంగల్, ముదెల్లి వాగులు నిండుగా ప్రవహిస్తున్నాయి.

## ఘనంగా అన్నాబావూ సాఠే జయంతి

డోంగ్లీ, ఆగస్టు 1: మండల కేంద్రం లో అన్నాబావూ సాఠే జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాఠే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన సేవలను గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో వాగ్మారే మారుతి, గైక్వాడ్ హన్మంత్, నామేవార్ చంద్రకాంత్, ధనుంజయ్, అర్జున్, సురేశ్ పాల్గొన్నారు.

సాఠే చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న యువకులు

## రామారెడ్డి తహసీల్దార్‌గా సువర్ణ

రామారెడ్డి, ఆగస్టు 1: రామారెడ్డి తహసీల్దార్‌గా సువర్ణ గురువారం బాధ్యతలను స్వీకరించారు. ఆమె బాన్సువాడలోని ఆర్డీవో కార్యాలయంలో అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తుండగా.. రామారెడ్డి తహసీల్దార్‌గా బదిలీ అయ్యారు. ఆమెకు తహసీల్ కార్యాలయ సిబ్బంది అభినందనలు తెలిపారు.

## యువకుడు అదృశ్యం

ఎల్లారెడ్డి రూరల్, ఆగస్టు 1: మండలంలోని లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన రొంపల్లి పోశెట్టి అదృశ్యమైనట్లు ఎస్సై మహేశ్ గురువారం తెలిపారు. పోశెట్టి పొలం పనులు సరిగా చేయకపోవడంతో అతడి మామ సిద్ధయ్య జూలై 29న మందలించాడన్నారు. దీంతో మనస్తాపం చెందిన పోశెట్టి 30వ తేదీన ఇంట్లో నుంచి వెళ్లిపోయాడని తెలిపారు.రెండు రోజులు వెతికినా ఆచూకీ లభించకపోవడంతో సిద్ధయ్య ఎల్లారెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

WANTED
★ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-325779-All

PUBLIC HEALTH CHEMICALS
టెమ్ ఫాస్ 50% EC, మలాతియన్ 50% EC, పైరిత్రమ్ 2% EC, డెల్టామెత్రిన్ 1.25% ULV, MLO ఆయిల్, పైరోసిన్ ఆయిల్ etc. మునిసిపల్ కార్పొరేషన్స్‌కి, గ్రామ పంచాయతీలకి మరియు నగర పంచాయతీలకి సప్లై చేయబడును. డీలర్స్ మరియు మునిసిపల్ కాంట్రాక్టర్స్ సంప్రదించవలసిన నంబర్లు
9346771599, 8790185234, 9701298656

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే,
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
" పేరు మార్పిడి " ప్రకటన 4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST వర్తించును
సెల్: 91827 77590

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

## బస్సులో పోగొట్టుకున్న సర్టిఫికెట్లు అందజేత

నాగిరెడ్డిపేట, ఆగస్టు 1: బస్సులో మర్చిపోయిన సర్టిఫికెట్లను బాధితుడికి అందజేసినట్లు నాగిరెడ్డిపేట ఎస్‌హెచ్‌వో లచ్చూనా